క్లుప్తంగా

వరసిద్ధుని సేవలో ప్రముఖులు



చిత్రపటం అందుకుంటున్న విజయానందరెడ్డి

కాణిపాకం(యాదమరి): కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామిని గురువారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఉదయం పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, ప్రముఖ పారిశ్రామిక వేత్త హైమాఘం సుగుణాకర్ రెడ్డి, ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద విచ్చేయగా ఆలయ మాజీ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈఈ వెంకటేశు, స్థానిక సర్పంచ్ శాంతిసాగర్ రెడ్డి స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు కల్పించారు. అనంతరం ఆశీర్వాద మండపంలో వేదపండితులచే ఆశీర్వచనం అందించి స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ ఎస్వీ కృష్ణారెడ్డి, ఎంపీటీసీ భర్త సు. దీర్‌బాబు, ఉభయదారులు పాల్గొన్నారు.

ఇంటి స్థలాలు ఇప్పించండి



అరిమాకులపల్లెలో లార్వా నివారణ మందు స్ప్రే చేస్తున్న వైద్యులు

చిత్తూరు కార్పొరేషన్: కాలనీ ఏర్పాటు కోసం ఇంటి స్థలాలను మంజూరు చేయాలని మాజీ సైనికులు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులను కోరారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వారితో సమావేశమయ్యారు. చిత్తూరు నియోజకవర్గంలో 3వేల మంది మాజీసైనికులు ఉన్నారని నాయకులు తెలిపారు. కట్టమంచిలో కాలనీ ఏర్పాటు కోసం స్థలం మంజూరు చేస్తే ఇళ్లు నిర్మించుకుంటామన్నారు. కమ్యూనిటీ హాలు నిర్మించాలని వినతి పత్రం అందజేశారు. సమస్యను కలెక్టర్ షణ్మోహన్, మంత్రి పెద్దిరెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారదిశగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వారికి హామీనిచ్చారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

యాదమరి: పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటూ అంటువ్యాధులు సోకవని వైద్యులు తెలిపారు. మండలంలోని అరిమాకుల పల్లెలో గురువారం ప్రతి ఇంటి వద్దకూ వెళ్లి లార్వా నివారణ మందు స్ప్రే చేశారు. అనంతరం గ్రామీణులకు సమావేశం ఏర్పాటు చేసి వర్షాలు కురుస్తున్నందున ప్రతి ఒక్కరూ నివాసాల వద్ద పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడేని పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు పేర్కొన్నారు. నగరంలోని సంస్థ కార్యాలయం ఎదుట గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. పారిశుధ్య కార్మికులకు కిట్లు అందజేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మణి, గోపినాథ్, దొరస్వామి, జయశంకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు యాదమరిలో స్పందన

యాదమరి : మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం స్పందన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శివరాజ్ తెలిపారు. ఉదయం 10 గంటలకు కలెక్టర్ సగిలి షణ్మోహన్, జాయింట్ కలెక్టర్‌తో పాటు జిల్లా అధికారు లు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని రైతులు, ప్రజలు తమ సమస్యలను తెలపాలని కోరారు.

నారగల్లులో ఫ్యామిలీ డాక్టర్

గుడిపాల: ఫ్యామిలీ డాక్టర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ అనూష అన్నారు. నారగల్లు గ్రామంలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మంచాన పడి బాధపడుతున్న వారికి ఇంటి వద్దనే వైద్య పరీక్షలను చేసి, వారికి మందులను అందజేశారు. అనంతరం 65 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.

పాఠశాల ఆకస్మిక తనిఖీ



పాఠశాలను తనిఖీ చేస్తున్న ఎంఈఓ గణపతి

గుడిపాల: మండలంలోని కిల్లారిపల్లె ప్రాథమిక పాఠశాలను గురువారం ఎంఈఓ గణపతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు విద్యను అందించాలని చెప్పారు. గతంలో 15 మంది ఉన్న విద్యార్థులుండగా, ఇప్పుడు ఆ సంఖ్య 35 మందికి చేరిందన్నారు. అయితే వీరికి పాఠశాల భవనం సరిపోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఎంఈవో దృష్టికి తీసుకొచ్చారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు రక్ష

- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు
- ముమ్మరంగా వైద్య శిబిరాలు



చిత్తూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

చిత్తూరు అర్బన్: ప్రజల ఆరోగ్యం కోసమే 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. నగరంలోని కాజూరు పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో బీఎస్ కన్నన్ పాఠశాల ఆవరణలో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ ఎస్ అముద, కమిషనర్ జె అరుణ పర్యవేక్షించారు. వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన కౌంటర్లను సందర్శించి రోగులకు అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. విభాగాల వారీగా అందుతున్న వైద్య సేవలను పరిశీలించి, బీపీ పరీక్ష చేయించుకున్నారు. వైద్య శిబిరంలో నగరంలో వివిధ విభాగాల్లో ప్రముఖ వైద్యులు వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరానికి రాలేనివారిని అంబులెన్స్ వాహనాల్లో వారి ఇంటి వద్ద నుంచి తీసుకొచ్చి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేసి తిరిగి ఇంటివద్ద వదిలారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని చెప్పారు. నగర మేయర్ ఎస్ అముద మాట్లాడుతూ, జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నగర కమిషనర్ జె అరుణ మాట్లాడుతూ నగరంలోని ఏడు పట్టణ ఆరోగ్య కేంద్రాల పరిధిలోనూ వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, వలంటీర్లు, ఏఎన్ఎంలు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించి, వైద్య పరీక్షలు చేసి టోకన్లు ఇస్తున్నారన్నారు. వైద్య శిబిరంలోనూ టోకెన్లు జారీ చేస్తున్నట్లు వివరించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రభావతీదేవి, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్ రాజారెడ్డి, టౌన్ బ్యాంక్ చైర్మన్ రాంగణేష్, సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంహెచ్వో డా.లోకేష్, సీఎంఎం గోపి, పలువురు కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

ఐరాల: ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలే లక్ష్యంగా సురక్ష కార్యక్రమం సాగుతోందని స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ పూర్ణలత అన్నారు. మండలంలోని ఇరువారంపల్లె సచివాలయ ఆవరణలో జగనన్న సురక్ష వైద్య శిబిరం నిర్వహించి, 167 మందికి మందులు పంపిణీ చేశారు. సీహెచ్ఓ సుగుణవతి, పీహెచ్ఎన్ జీవకళ, ఎల్‌డీసీ ఉమాపతి పాల్గొన్నారు.

సంక్రాంతిపల్లెలో..

బంగారుపాళెం: మండలంలోని సంక్రాంతిపల్లెలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఎంపీపీ అమరావతి ప్రారంభించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన స్టాల్‌ను సందర్శించారు. ఇన్‌చార్జి తహసీల్దార్ అనిల్‌కుమార్ పాల్గొన్నారు. మండలంలోని కాటప్పగారిపల్లెలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు డాక్టర్ లోహిత్‌చెంగల్‌రాయన్ తెలిపారు.

ప్రతి ఒక్కరికీ వైద్యం

తవణంపల్లె: మండలంలోని మల్లకుంట సచివాలయంలో సురక్ష వైద్య శిబిరం ఎంపీపీ పట్నం ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. శిబిరంలో వైద్యాధికారులు ప్రియాంక, వినయ్‌కుమార్, మోహన్‌వేలు, ప్రత్యేక అధికారులు రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు తయారు చేసిన వివిధ రకాల వంటలు, తాజా కూరగాయలు, ఆకు కూరల స్టాల్‌ను ఏర్పాటు చేశారు.

ఉచిత వైద్య పరీక్షలు

పూతలపట్టు: మండలంలోని వేపనపల్లి సచివాలయంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహించి, ఏడు రకాల వైద్య పరీక్షలను చేసి, ఉచిత మందులను పంపిణీ చేస్తున్నారని ఎంపీడీఓ గౌరి తెలిపారు. కంటిచూపులోపం ఉన్న వాళ్లకు కంటిఅద్దాలను అందజేశారు. ఆయుష్మాన్ భారత్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం ఆశావర్కర్లు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. 223 మంది పరీక్షలు చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ ద్వారకనాథరెడ్డి, సర్పంచులు ఎమ్‌ఎస్ మణి, గణపతిరెడ్డి, వైద్యాధికారులు ప్రియాంక, అరవింద్, ప్రీతి పాల్గొన్నారు.







ఐరాల: కార్డులను పంపిణీ చేస్తున్న వైద్య సిబ్బంది, బంగారుపాళెం: రోగులను పరీక్షిస్తున్న వైద్యులు, తవణంపల్లె: వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారులు

ఆర్టీసీ బస్సును ఢీకొన్న ద్విచక్ర వాహనం

యువకుడి దుర్మరణం - మరొకరికి తీవ్రగాయాలు



సంఘటన స్థలంలో మృతి చెందిన సిద్ధు

ఐరాల: తిరుపతి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును ద్విచక్రవాహనం వెనుక నుంచి ఢీ కొనడంతో యువకుడు మృతి చెందగా, మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటన గురువారం రాత్రి మండలంలోని తిరువణంపల్లె సమీపంలోని ఇండియన్ పెట్రోల్ బంకు వద్ద చోటుచేసుకుంది. కాణిపాకం ఎస్ఐ శ్రీనివాస్ కథనం మేరకు.. మండలంలోని కొత్తపల్లెకు చెందిన ఈ.సిద్ధు(18), ఈ.శ్రీకాంత్(20) ద్విచక్రవాహనంపై స్వగ్రామం నుంచి కాణిపాకం బయలుదేరారు. మార్గమధ్యంలో తిరుపతి నుంచి కాణిపాకం వెళ్తున్న ఆర్టీసీ బస్సును అధిగమించే క్రమంలో అదుపుతప్పి బస్సు ఎడమవైపు వెనుక భాగంలో బైక్ హ్యాండిల్ తగిలింది. దీంతో రోడ్డుపై పడిపోవడంతో సిద్ధు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. శ్రీకాంత్ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారమందించారు. గాయపడ్డ యువకుడిని పోలీసులు 108 వాహనంలో చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

ఫేస్‌బుక్ పోస్టులతో అగౌరవపరిస్తే జైలుకే!

పలమనేరు: ఫేస్‌బుక్‌లో ఇష్టానుసారంగా పోస్టులు పెట్టి అగౌరవ పరిస్తే జైలుకు పంపిస్తామని పలమనేరు సీఐ చంద్రశేఖర్ హెచ్చరించారు. ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ, ఫేస్‌బుక్‌లో ఫేక్ ఖాతాలను తెరిచి రాజకీయ నాయకులు, మహిళలను అగౌరవపరుస్తూ పోస్టులు చేస్తున్నారంటూ ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారను. అలాంటి మెసేజీలు పెట్టే వారిపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. వారిపై సెక్షన్ 153-ఏ, 67-ఏ ఐటీ చట్టం కింద జైలుకు పంపిస్తామన్నారు. ఇటీవల కొందరిపై తప్పుడు పోస్టులు పెట్టారనే ఫిర్యాదు మేరకు సాంకేతిక పరిజ్ఞానం సాయంతో దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామన్నారు.

విద్యార్థులకు ఉచితంగా దుస్తుల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంఈఓ రుక్మిణి

యాదమరి: మండలంలోని యంవీవై కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎంఈఓ రుక్మిణీ దుస్తులు పంపిణీ చేశారు. పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న చాణక్య తన కుమారుని పుట్టిన రోజు సందర్భంగా పాఠశాలలో చదువుతున్న 30 మంది విద్యార్థులకు(సుమారు రూ.75వేలు విలువ) ఉచితంగా దుస్తులు, రెండు నోట్ పుస్తకాలు, పెన్నులు అందించారు. వాటిని ఎంఈఓ రుక్మిణీ విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉపాధ్యాయుని కుమారునికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. దాత అయిన ఉపాధ్యాయుని తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 ప్రసాద్, గ్రామ సర్పంచ్ మహాలక్ష్మి, తల్లి దండ్రుల చైర్మన్ వాణి, పాఠశాల ఉపాధ్యాయులు సుబ్రమణ్యం పిళ్లై హరినాథ్, ధనశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణులను సంరక్షించుకుందాం



తవణంపల్లె: బహుమతులు అందజేస్తున్న ఎఫ్ఎస్ఓ జయశేఖర్ తదితరులు



ఐరాల: బహుమతులు అందజేస్తున్న సర్పంచ్ గుణవతి



యాదమరి : సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్ఓ స్వప్న కుమారి

బంగారుపాళెం: వన్య ప్రాణులను కాపాడుకుందామని బంగారుపాళెం అటవీశాఖ సెక్షన్ అధికారి శివకుమార్ అన్నారు. వన్యప్రాణుల వారోత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని కొదలమడుగు ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, అడవుల్లో సంచరించే జంతువులను కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జంతుల పరిరక్షణ కోసం అటవీశాఖ కృషి చేస్తోందన్నారు. వన్యప్రాణులకు ముప్పుకలిగించే చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అడవులు-వన్యప్రాణుల సంరక్షణ అనే అంశంపై విద్యార్థులకు వక్తృత్వ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సంజీవి, అటవీశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐరాల: అడవులు, వన్యప్రాణులను సంరక్షణ మనందరి సామాజిక బాధ్యత అని ఐరాల సర్పంచ్ గుణవతి అన్నారు. మండలంలోని బీరప్పచెరువు ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి ఆధ్వర్యంలో మండల అటవీశాఖ అధికారులు వన్యప్రాణి వారోత్సవాలు నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి పర్యావరణ సంరక్షకులుగా పరిణితి చెందాలన్నారు. మూగ జీవాలను రక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులందజేశారు.

అందరి బాధ్యత

తవణంపల్లె: వన్య ప్రాణుల పరిరక్షణ అందరి బాధ్యత అని గాజులపల్లె ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ కె. జయశేఖర్ తెలిపారు. వన్యప్రాణుల వారోత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని పత్రపల్లె, వెంగంపల్లె పాఠశాలల్లో విద్యార్థులకు వన్య ప్రాణుల పరిరక్షణపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు వన్యప్రాణుల పరిరక్షణపై వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించి బహుమతులందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఈశ్వర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శమంతకమణి, అటవీశాఖ బీట్ ఆఫీసర్లు ఇంద్రాణి, విజయభాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వన్య ప్రాణులను కాపాడుకోవాలి

యాదమరి: వన్యప్రాణులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని డీఆర్ఓ స్వప్నకుమారి తెలిపారు. గురువారం ఉదయం మండలంలోని పత్రపల్లె పంచాయతీ పచ్చాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అటవీశాఖ అధికారులు వణ్య ప్రాణుల వారోత్సవాల సందర్భంగా వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందించారు. అటవీశాఖ అధికారులు హరిబాబు, కుసుమ, సతీష్, మోహనాంబ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



వరసిద్ధుని ఉత్సవంలో కళా సేవ

కాణిపాకం(యాదమరి) : కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వార్షిక ప్రత్యేక ఉత్సవాలలో స్వామివారి ఆస్థాన మండపంలో గురువారం కళాకారులు అద్భుత ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. తమ కళా ప్రతిభతో ఆద్యంతం ఆకట్టుకున్నారు. ఉదయం నుంచి భరతనాట్యం, గాయకులు ఆలపించిన భక్తి గీతాలు, నాటికలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.



శ్రీరామాంజనేయ యుద్ధం నాటకంలో సన్నివేశం



భక్తి గీతాలు ఆలపిస్తున్న గాయకులు



కుండపై భరతనాట్యం

పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

- పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు
- గడప గడపకు మన ప్రభుత్వంలో 492 కుటుంబాలతో మమేకం





ఐరాల: ఏఆర్‌ఆర్ కాలనీలో సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, పూతలపట్టు: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

ఐరాల: పేద వర్గాల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని పూతపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు స్పష్టం చేశారు. మండలంలోని ఎర్రేపల్లె, పంబలపల్లె, కంపల్లె, అబ్బుగుండు, మామిడిగుంటపల్లె, మామిడి గుంటపల్లె దళితవాడ, ఎగువ దళితవాడ, దిగువ దళితవాడ, ఏఆర్‌ఆర్ కాలనీలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. స్థానిక సర్పంచ్ తులసీప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, నాయకులు గజమాల వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన 492 కుటుంబాలతో మమేకమయ్యారు. ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వారికి గుర్తు చేశారు. సంక్షేమ బావుటా బుక్‌లెట్‌లను పంపిణీ చేశారు. పథకాలు ఎలా ఉన్నాయని ప్రజల స్పందనను అడిగి తెలుసుకున్నారు. ప్రజాసమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పేద ప్రజలకు అన్ని రకాలుగా అండగా ఉంటున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేదల ఆరోగ్యం కోసం బృహత్తరమైన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. ఇది పేదల అభ్యున్నతి కోసం పాటుపడుతున్న ప్రభుత్వమని ప్రజల ఆశీర్వాదం ఉంటే భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసే సత్తా జగనన్న ప్రభుత్వానికి ఉందన్నారు.

ఎమ్మెల్యే దృష్టికి సమస్యలు

సాగు చేస్తున్న డీకేటీ భూములకు పట్టాలు ఇవ్వాలని, తారు రోడ్డు వేయాలని, కమ్యూనిటీ భవనం నిర్మించాలని, ఇంటి పట్టాలు ఇవ్వాలని మామిడి గుంటపల్లె దళితవాడ గ్రామస్తులు ఎమ్మెల్యేకు నివేదించారు. ఎమ్మెల్యే స్పందిస్తూ సర్వే చేయించి పట్టాలు ఇవ్వాలని తహసీల్దార్ సుశీలమ్మను ఆదేశించారు. మురుగు నీటి కాలువలు నిర్మించాలని, సీసీ రోడ్లు వేయాలని, పింఛన్లు మంజూరు చేయాలని, కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని తదితర సమస్యలను ఆయా గ్రామస్తులు ఎమ్మెల్యేకు నివేదించారు. ఆయా సమస్యలను సంబంధిత అధికారులు పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బుజ్జిరెడ్డి, ఎంపీపీ మోహన్, సింగిల్ విండో అధ్యక్షుడు చంద్రారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, కో-ఆప్షన్ మెంబర్ హరూన్, నాయకులు చలపతిరెడ్డి, పూజారి మోహన్‌రెడ్డి, తేజరెడ్డి, ముదిగోళం సురేంద్రరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, ధనచంద్రరెడ్డి, చిన్నారెడ్డి, సుధీర్, రవిచంద్రరెడ్డి, శివ, ధనంజయ, సురేంద్రయాదవ్, రాము, ఎంపీడీఓ నాగరాజు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లండి

పూతలపట్టు: నాలుగేళ్లలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అన్నారు. మండలంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం వైస్‌ఎంపీపీ ద్వారకనాథరెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలలో భాగంగా మండలంలో 1870 ఇళ్లను మంజూరు చేయగా, అందులో 1212 నిర్మాణాలు పూర్తయినట్లు తెలిపారు. మండలానికి 17 సచివాలయాలు మంజూరైతే వాటిలో 11 భవనాలు పూర్తయ్యాయని వివరించారు. ఇప్పటికే పూర్తయిన రైతుభరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ సెంటర్ల ప్రారంభోత్సవానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. మండలంలో నాడు-నేడు క్రింద ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారిపోయాయని తెలిపారు. ప్రజాప్రతినిధులు గ్రామాల్లో చెప్పి పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించడానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ మురళీకృష్ణ, సర్పంచుల సంఘ అధ్యక్షులు జయచంద్రారెడ్డి, ఎంపీడీఓ గౌరి, మండల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

సుబ్బారెడ్డి సేవలు మరవలేనివి

పూతలపట్టు సుబ్బారెడ్డి సేవలు మరవలేనివని ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అన్నారు. సుబ్బారెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని సోదరుడు జగదీశ్వర్‌రెడ్డి నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తలపులపల్లి బాబురెడ్డి, పార్టీ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, రాజారత్నంరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సుధాకర్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు దేవిక, సర్పంచుల సంఘ అధ్యక్షులు జయచంద్రారెడ్డి, కో -ఆప్షన్ మెంబర్ ఖాదర్‌వళ్ళి, సర్పంచ్ మాసిలామణి, నాయకులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం సీజ్ నిందితుడి అరెస్టు

చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరంలో కర్ణాటక మద్యం విక్రయిస్తున్న సాదిక్ (32)ను వన్ టౌన్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. రామ్ నగర్ కాలనీకి చెందిన సాదిక్ ఎంజీఆర్ వీధిలో కర్ణాటక మద్యం విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు దాడులు చేయగా.. సాదిక్ వద్ద 96 కర్ణాటక టెట్రా మద్యం ప్యాకెట్లు లభించాయి. నిందితుడిని అరెస్టు చేసి మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచి జిల్లా జైలుకు తరలించినట్లు సీఐ విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు.

10 నుంచి పద్య పోటీలు

తిరుపతి కల్చరల్ : వేమన పద్యానికి పట్టాభిషేకం పేరిట ఈనెల 10వ తేదీ నుంచి వేమన పద్య పఠన పోటీలు నిర్వహిస్తున్నట్లు వేమన విజ్ఞాన కేంద్రం ప్రతినిధి మల్లారపు నాగార్జున తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మాత్రమే ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు. మూడు విభాగాలు ఈ పోటీలు జరుగుతాయని వెల్లడించారు. 1 నుంచి 3వ తరగతి విద్యార్థులకు వేమన పద్య పఠనం మాత్రమే ఉంటుందని, 4,5,6వ తరగతుల వారు పద్యంతోపాటు భావం కూడా చెప్పాలని తెలిపారు. 7,8,9 తరగతి విద్యార్థులు వేమన పద్య పఠనం, భావం చెప్పటంతో పాటు రాయాల్సి ఉంటుందని వివరించారు. విజేతలకు తిరుపతిలో ఫైనల్ పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. 10న రేణిగుంట జెడ్పీ హైస్కూల్, 11న పచ్చికాపల్లంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, 12న పుత్తూరు ఎస్ఆర్ఎస్ ఉన్నత పాఠశాల, తిరుపతి ఎంజీఎం ఉన్నత పాఠశాలలో పోటీలు ఉంటాయని తెలిపారు.